# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 06 / సంచిక : 12 / జులై - 2019 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం

## మాతృసేవా పథకాన్ని నారాయణ ఆరోగ్యమస్తు పథకంలో

## ఆదరించారు.. అభిమానించారు.. విజయాన్నందించారు.

**ఈ స్ఫూర్తితోనే విలువైన మాతృసేవా పథకం సేవలు ఎప్పటికీ అమలులో వుంచుతాం... కొనసాగిస్తాం మా పయనాన్ని ఉన్నతంగా...**



అమ్మతనానికి కమ్మనైన పథకం అనే నినాధంతో నగరాల నుంచి గ్రామాల వరకు విరివిగా వైద్య సేవలు కల్పిస్తూ...

నవమాసాలు గర్భిణులకు తోడుగా వుంటూ అవసరమయ్యే సకల సేవలను ఆప్యాయంగా అందిస్తూ.. చిరునవ్వులు చిందించే చిన్నారుల సరసకు చేర్చుతుంది **మాతృసేవా పథకం.** ఇప్పటి వరకు వైద్యసేవలు అందుకున్న మహిళలు తమ సంతృప్తిని వ్యక్తంచేస్తూ తల్లీ బిడ్డల సంరక్షణకు పూర్తిగా కట్టుబడిన పథకం అంటూ తమ స్పందనను తెలియజేశారు.

**మాతృసేవా పథకం** వేల కుటుంబాలలో చిరునవ్వులు పూయిస్తూ ఇంతలా పేరు ప్రఖ్యాతులు సాధించిందంటే అదంతా నారాయణ హాస్పిటల్‌లో అమలుపరచే విధివిధానాలవలనే... గర్భం దాల్చినది మొదలు నవమాసాలు నిండి కాన్పు పూర్తయ్యేవరకు వైద్యుల సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుపుతూ ఆరోగ్య/శారీరక పరంగా ఎదురయ్యే సమస్యలను ఏదుర్కొనేలా అవగాహన కల్పించడమేగాక, పోషకాలు కలిగిన పౌష్టికాహారం తీసుకొనేలా డైటీషియన్ ఆధ్వర్యంలో వారికి సూచనలందిస్తూ, నెలవారి చెకప్‌లకోసం వైద్యుని కలువవలసిన సమయం కుటుంబసభ్యులు మరచినా ఈ విభాగానికి కేటాయించిన ప్రత్యేక ప్రతినిధులు వారికి ముందస్తుగా సమాచారం అందిస్తారు. అలాగే మందులు, భోజనం ఉచితంగా ఇస్తూ డెలివరీ అనంతరం శిశువుకోసం బేబికిట్‌ను అందజేయడం రవాణా ఖర్చులకు కొంత మొత్తాన్ని అందించడం జరుగుతుంది.



ఇన్ని జాగ్రత్తలు తీసుకుంటారు కనుకనే మాతృసేవా పథకం అంచనాలను మించి ఎదుగుతుంది. బాలింతల ఆరోగ్య సంరక్షణకు భరోసాగా నిలుస్తూ 13 వేల మైలురాళ్ళుదాటి వైద్యరంగంలో విజయ శిఖరాలను అందుకుంటూ... మాతృసేవా పథకం సేవలను ఎప్పుడు అందుబాటులో వుంచుతుంది.

## ఉచితంగా వైద్యం మీ ఆరోగ్యం ఇక భద్రం



### ఉచితంగా వైద్యం ఎప్పుడూ అందుబాటులో... అది ఆరోగ్యమస్తు పథకంలో

**ప్రతి కుటుంబం సంతోషంగా ఆరోగ్యంగా వుండాలని కోరుకుంటాం... అనుకోని అతిధిలా ఆరోగ్య సమస్య ఎదురైతే పైసలు ఖర్చు పెట్టాల్సిందే ఆ బాధ ఇక్కడ లేదు. సాధారణ వ్యాధులకు ఉచితంగా వైద్యసేవలు అందిస్తుంది నారాయణ ఆరోగ్యమస్తు పథకం.**

గడచిన 5 సం॥ల లోపే 18లక్షలకు పైగా ఔట్‌పేషెంట్లకు సేవలందించి అన్ని విభాగాలలో లక్షకుపైగా శస్త్రచికిత్సలు పూర్తిచేసి తన ప్రస్థానాన్ని కొనసాగిస్తుంది. మన రాష్ట్రంలోని ఏ ప్రైవేటు మెడికల్ కళాశాల ఇటువంటి సేవలను అందించలేదు. ఇది ఒక్క నారాయణ హాస్పిటల్‌లోని ఆరోగ్యమస్తు పథకంలోనే అందుబాటులో వుంది. ఆరోగ్యశ్రీ పరిధిలోనికి రానటువంటి, లేనటువంటి సాధారణ వ్యాధులు ఈ పథకం క్రింద వర్తిస్తాయి. ఏ ఒక్కరికో కాకుండా ఆ సమస్య ఎదురైతే ఆకుటుంబలోని సభ్యులందరు ఈ ఉచిత సేవలు పొందవచ్చు.

హాస్పిటల్‌లో అమలుచేస్తున్న ఈ పథకం నగరానికో ప్రాంతానికో పరిమితం కాదు కాబట్టే ఇతర ప్రాంత వాసులు వైద్యసేవలందుకొని ఈ పథకం యొక్క విశిష్టతను నలుదిశలా చాటడం మూలంగా జన బాహుళ్యంలో బాగా ప్రాచూర్యం పొందింది.

### ఆరోగ్యమస్తు పథకం ప్రశంసలు

#### గొప్ప విషయం

ఉచిత వైద్య సేవలను ఏళ్ల తరబడి నిర్వహించడం ఆషామాషీ కాదు. మెరుగైన వైద్య చికిత్స కోసం ఆసుపత్రిలో చేరిన వారికి చికిత్స తోపాటు మందులు ఉచితంగా ఈ నారాయణ ఆరోగ్యమస్తు పథకం ద్వారా అందిస్తున్నారు. ఈ పథకం అమలు అభినందనీయం.

డా॥ ఎస్. ప్రసాద్ నాయుడు
రాజ్ నర్సింగ్ హోమ్
శ్రీకాళహస్తి, చిత్తూరు జిల్లా.

#### ఎంతో ప్రజాధరణ పొందింది

పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్న ఘనత నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి దక్కుతుంది. సాధారణ జబ్బుల నుంచి శస్త్రచికిత్సల వరకూ నారాయణ ఆరోగ్యమస్తు పథకం ద్వారా ఉచితంగా చేయడం వలన ఈ పథకం విశేష ప్రజాదరణ పొందింది.

డా॥ వి. గోపాల కృష్ణయ్య
వి.జి.కె. హాస్పిటల్
బద్వేలు, వై.ఎస్.ఆర్. కడప జిల్లా.

2వ పేజీలో... పలువురి ప్రశంశలు
3వ పేజీలో... తెలుసుకుందాం.. పచ్చకామెర్లు
4వ పేజీలో... వైద్యాచార్య థైరాయిడ్‌కు చికిత్స
5వ పేజీలో... ప్రశ్నా - సమాదానం అపోహ - నిజాలు
6వ పేజీలో... సంక్షిప్త సమాచారం

స్పందన...

మాతృ సేవా పథకం సేవలపై

# గర్భిణీ స్త్రీలలో పెల్లుబికిన అభిమానం



## ఈ పథకంలో చేరమని అందరికి చెబుతా

మాది నెల్లూరులోని చాణుక్యపురి కాలనీ మా ఆయన ఎలక్ట్రికల్ ఇంజనీర్, నేను గర్భం దాల్చినది మొదలు నారాయణ హాస్పిటల్ కు వచ్చి చూపించుకున్నాను. నారాయణ మాతృసేవా పథకం లో నన్ను చాలా బాగా చూసుకున్నారు. ఫ్రీ ట్రీట్‌మెంట్ లో కూడా ఇంత బాగా చూసుకుంటారని నేను అస్సలు ఊహించలేదు. ఇందుకు కృతజ్ఞతగా, నా వంతు భాధ్యతగా నేను నాకు తెలిసిన గర్భవతులందరికీ చెబుతున్నాను నారాయణ హాస్పిటల్ కు వెళ్లి కాన్పు చేయించుకోమని.

లావణ్య, డైకస్ రోడ్డు, నెల్లూరు
సెల్ : 7659881488

## వైద్య సేవలు ఉచితంగా పొందాను

నారాయణ మాతృసేవా పథకం లో చేరి నేను కాన్పు చేయించుకున్నాను. మందులు, భోజనం, ఖరీదైన టిఫా స్కాన్ తో సహా అన్నీ ఉచితమే. కాన్పు తరువాత డిశ్చార్జి అయ్యి వెళ్లేటప్పుడు వెయ్యి రూపాయల నగదు తోపాటు బేబీ హెల్త్ కిట్ కూడా ఇచ్చారు. ఇంత గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టిన నారాయణ హాస్పిటల్ వారికి నా కృతజ్ఞతలు.

గాయత్రి, సుందరయ్య కాలని, నెల్లూరు
సెల్ : 8074862524



## ఆప్యాయంగా చూసుకున్నారు

మా ఆయన తిరుమల దేవస్థానంలో పనిచేస్తారు. టీవిలో ప్రకటన చూసి మొదటి కాన్పు కోసం నేను నారాయణ మాతృసేవా పథకంలో చేరాను. ఇక్కడి డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బంది నన్ను ఎంతో ప్రేమగా, ఆప్యాయంగా చూసుకున్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా, మా పుట్టింటి వారికి నా కాన్పు భారం కాకుండా చేశారు. ఇలాంటి గొప్ప పథకం ప్రవేశ పెట్టిన నారాయణ హాస్పిటల్ వారికి నేను కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

జి. పద్మజ, తిరుపతి.
సెల్ : 9494739333

## సార్ధకత చేకూర్చారు

మా ఆయన వంట మాస్టరు గా పనిచేస్తారు. నేను నారాయణ మాతృసేవా పథకంలో చేరాను, చెకప్‌లకు కూడా వారే ఫోన్ చేసి రమ్మనేవారు. గర్భవతిగా ఉన్నపుడు పౌష్టికాహారం గురించి, టీకాల గురించి అన్ని విషయాలు వివరించారు. ఖరీదైన టిఫా స్కాన్‌తో సహా అన్ని పరీక్షలు ఉచితంగా చేసి కాన్పును నిర్వహించి పండంటి బిడ్డను ప్రసాదించారు. అమ్మతనానికి కమ్మనైనా పథకం నారాయణ మాతృసేవా పథకం అనే మాటకు సార్ధకత చేకూర్చారు.

డి. ధనలక్ష్మీ
పడమటి కంభంపాడు,
8096052071

## అవసరమైతే రక్తం కూడా సమకూరుస్తున్నారు

మా ఆయన ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తారు. నేను గర్భవతి అయినది మొదలు నారాయణ మాతృసేవా పథకంలో చేరి ట్రీట్‌మెంట్ తీసుకున్నాను. ఇక్కడి వైద్యులు, నర్సులు చాలా బాగా చూసుకున్నారు. సాధారణ కాన్పు అయినా లేదా సిజీరియన్ అయినా ఫ్రీగానే చేస్తున్నారు. కాన్పు సమయంలో రక్తం అవసరమైతే అది కూడా వారే సమకూరుస్తున్నారు. ఇంతకంటే గొప్ప పథకం ఏముంటుంది.

లిఖిత, విడవలూరు
సెల్ : 9704662098

## ధైర్యం కల్పించారు

మా వారు హైదరాబాద్ లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నారు. మేము నారాయణ మాతృసేవా పథకం గురించి తెలుసుకుని చాలా మందిని విచారించాము. అందరూ ఈ పథకం గురించి గొప్పగా చెప్పడంతో నా మొదటి కాన్పు కోసం ఈ పథకంలో చేరాను. ఈ పథకంలో ఇంత బాబా చూస్తారని నేను అస్సలు ఊహించలేదు. డబ్బులు ఖర్చు పెట్టి ఏదైనా ప్రైవేట్ క్లినిక్‌కు వెళ్లి ఉన్నా కూడా నాకు ఇంతటి ఆనందం దక్కేది కాదేమో. ఈ పథకాన్ని ఇంత గొప్పగా అమలు చేస్తున్న నారాయణ యాజమాన్యానికి నా కృతజ్ఞతలు.

మహేశ్వరి, కొత్తవంగల్లు, నెల్లూరు జిల్లా
సెల్ : 7989502015

## చివరకు రవాణా ఖర్చులు వారివే

మా ఆయన వృత్తిరీత్యా డ్రైవర్, మా అమ్మ నారాయణ హాస్పిటల్‌లోనే పని చేస్తుంది, నా కాన్పు కోసం ఆమె నన్ను నారాయణ మాతృసేవా పథకంలో చేర్పించింది. ఇక్కడి వైద్యులు, నర్సులు నన్ను చాలా బాగా చూసుకున్నారు. ఉచితంగా మందులు, భోజనం, పరీక్షల తోపాటు దూర ప్రాంతం నుంచి వచ్చే వారికి కాన్పు సమయంలో వాహన సదుపాయం కూడా కల్పించడం నిజంగా చాలా గొప్ప విషయం.

పి. ఆదిలక్ష్మీ, బాడుగలపాడు
సెల్ : 8096322790

## రెండవ కాన్పైనా ఉచితమే

మాది చాలా పేద కుటుంబం మా ఆయన బేల్దారి పని చేస్తారు. టీవిలో యాడ్ చూసి నేను నా రెండవ కాన్పు కోసం నారాయణ హాస్పిటల్‌కు వచ్చాను. ఇక్కడ వైద్యులు, సిబ్బంది ఎంతో ఆప్యాయంగా నన్ను చూసుకున్నారు. ఒక్క రూపాయి ఖర్చులేకుండా నాకు కాన్పు చేసారు. కాన్పు తరువాత ఆరోగ్య రీత్యా బిడ్డను ఐసియూ లో ఉంచాల్సి వచ్చింది. అందుకు కూడా ఎటువంటి ఖర్చు మాకు లేకుండా తిరిగి ఇంటికి వెళ్లేటప్పుడు వెయ్యి రూపాయల డబ్బుల తోపాటు బేబిహెల్త్ కిట్ కూడా ఇచ్చి పంపారు. మాలాంటి వారికి ఈ పథకం దేవుడిచ్చిన వరం లాంటిది.

మౌనిక, చెన్నారాయునిపాళెం
సెల్ : 9381843574

## అండగానిలిచారు

మా ఆయన ఆటో డ్రైవర్, నాకు రెండు కాన్పులు నారాయణ హాస్పిటల్‌వారి, నారాయణ మాతృసేవా పథకంలోనే జరిగాయి. గర్భం దాల్చినప్పటి నుంచి కాన్పు అయ్యే వరకూ ఎంతో ప్రేమగా చూసుకున్నారు. ఆడపిల్లకు పెళ్లి చేయడమే భారంగా ఉన్న ఈ రోజుల్లో, పుట్టింటి బాధ్యతను నారాయణ హాస్పిటల్ వారు తీసుకుని మాకు ఎటువంటి ఖర్చు లేకుండా, నా కాన్పు మా కుటుంబానికి ఆర్ధిక భారం కాకుండా చేసిన నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి నేను జీవితాంతం ఋణపడి ఉంటాను.

షేక్. యాస్మిన్, ఇందుకూరు పేట, నెల్లూరు జిల్లా
సెల్ : 9701578260

# కార్పోరేట్ వైద్యాన్ని... ఉచితంగా పొందే వీలుకల్పిస్తున్న ఆరోగ్యమస్తు పథకం

## మంచి పథకాలకు ఇది ముందడుగు

నారాయణ ఆరోగ్యమస్తు పథకం అమలు తీరు చాలా బాగుంది. పేద ప్రజల కోసం ఇటువంటి మంచి పథకాలను ప్రవేశ పెట్టిన నారాయణ హాస్పిటల్ యాజమాన్యం అభినందనీయులు. భవిష్యత్తులో ఈ పథకం మరింత ఆదరణ పొందాలని కోరుకుంటున్నాను.

డా॥ బత్తుల శివరామి రెడ్డి
శివరామిరెడ్డి హాస్పిటల్
శింగరాయ కొండ, ప్రకాశం జిల్లా.

## ఈ పథకం ఎంతగానో ఉపయోగం

నారాయణ హాస్పిటల్ వారు ప్రవేశ పెట్టిన ఈ నారాయణ ఆరోగ్యమస్తు పథకం నెల్లూరు పరిసర ప్రాంత ప్రజలకే కాకుండా మా ప్రాంత వాసులకు కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది. నాణ్యమైన వైద్య సేవలు ఈ పథకం ద్వారా లభించడం అభినందనీయం.

డా॥ బి.వి.ఎస్. వరప్రసాద్
సాయి నర్సింగ్ హోమ్
జనరల్ ఫిజీషియన్
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

## యాజమాన్యానికి అభినందనలు

నారాయణ ఆరోగ్యమస్తు పథకం ద్వారా సాధారణ వ్యాధులకు మరియు స్త్రీలలో వచ్చే గర్భకోశ వ్యాధులకు క్లిష్టమైన శస్త్రచికిత్సలకు కూడా ఉచితంగా వైద్య చికిత్సలు అందించడం నిజంగా హర్షనీయం. సమాజం కోసం తమ వంతు భాధ్యతగా సేవలందిస్తున్న యాజమాన్యానికి నా అభినందనలు.

డా॥ కె. శశికళ
గైనకాలజిస్ట్
శ్రీలక్ష్మి హాస్పిటల్
కడప, వై.ఎస్సార్ కడప జిల్లా.

## సేవలందుకున్నారు ఆనందంగా వున్నారు

ప్రతి రోజూ మా వద్దకు వచ్చే రోగులలో మెరుగైన వైద్య చికిత్సలు అవసరమైన వారిని మేము నారాయణ హాస్పిటల్‌కు పంపుతాము. వారందరూ ఈ నారాయణ ఆరోగ్యమస్తు పథకం ద్వారా స్వస్థత పొంది తిరిగి వచ్చిన తరువాత వారి ఆనందాన్ని మాతో పంచుకుంటారు. ఈ పథకం అమలు తీరు అభినందనీయం.

డా॥ కె. రమణయ్య
అమరావతి హాస్పిటల్
గూడూరు, నెల్లూరు జిల్లా.

## మెరుగైన సేవలకెపుడు మా ప్రోత్సాహం

ప్రతి రోజూ ఎంతో మంది రోగులు మా వద్దకు వస్తారు. వారిలో మెరుగైన చికిత్స మరియు శస్త్రచికిత్సలు అవసరమైన వారిని మేము నారాయణ హాస్పిటల్‌కు రెఫర్ చేస్తాము. వారందరూ ఈ నారాయణ ఆరోగ్యమస్తు పథకం ద్వారా స్వస్థత పొందుతున్నారు. నాణ్యమైన ఉచిత వైద్యసేవలకు నిదర్శనంగా నిలిచే ఈ పథకం అందరి మన్ననలు పొందుతుంది.

శాఖవరపు వేణుగోపాల్
జిల్లా పి.ఎం.పి అధ్యక్షులు
నెల్లూరు జిల్లా.

## మంచి పథకాలకు ఇది ముందడుగు

నారాయణ ఆరోగ్యమస్తు పథకం ద్వారా లభిస్తున్న ఉచిత వైద్య సేవలు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడు తున్నాయి. ఎటువంటి ఖర్చు లేకుండా చికిత్సలు పొందినవారు తమ అనుభవాన్ని, తమ ఆనందాన్ని మాతో పంచుకుంటారు. ఈ పథకం భవిష్యత్తులో మరిన్ని సేవలతో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను.

రవీంద్రబాబు
జిల్లా ఆర్.ఎం.పి అధ్యక్షులు,
నెల్లూరు జిల్లా.

## పేద ప్రజలకు అండగా

మా స్వచ్ఛంద సేవా సంస్థ తరపున నిత్యం మేము అనేక మంది గ్రామీణ మరియు పట్టణ ప్రాంత పేద ప్రజలను కలుస్తుంటాము. పేదవారికి వైద్యం పెనుభారంగా మారిన ఈ రోజుల్లో ఈ నారాయణ ఆరోగ్యమస్తు పథకం ఒక వరంగా మారింది.

ఈ.వి.ఎస్ నాయుడు
జిల్లా స్వచ్ఛంద సేవా సంస్థల అధ్యక్షులు
నెల్లూరు జిల్లా.

## మెరుగైన సేవలు కాబట్టే

నెల్లూరు నగరం తోపాటు అనేక ప్రాంతాలలోని పేద ప్రజలకు ఈ నారాయణ ఆరోగ్యమస్తు పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది. పేదవారికి కూడా ఈ పథకం ద్వారా కార్పొరేట్ వైద్యం లభించడం హర్షిణీయం.

డా॥ కె. మాశిలామణి
మాశిలామణి హాస్పిటల్
వింజమూరు, నెల్లూరు జిల్లా.

తెలుసుకుందాం..!

## మాటరాక... మింగుడు పడక...

# గరళంగా మారిన గొంతు



పిల్లలకు సంక్రమించే అతి సామాన్యమైన బాధ గొంతునొప్పి, చాలాసార్లు వైద్యుల వద్దకు కూడా వెళ్లాల్సి వస్తుంటుంది. గొంతు నొప్పితోపాటు ముక్కు, చెవులు, సైనసులు కూడా ఈ బాధలకు గురి కావచ్చు. ఇవన్నీ ఒక దానితో ఒకటి అనుసంధానంగా ఉండటమే ఇందుకు కారణం. గొంతులో టాన్సిల్స్ కూడా ఉంటాయి గనుక అవీ ఈ బాధలకు ప్రభావితమవుతుంటాయి. ఏడాదిలోపు పిల్లలకు టాన్సిల్స్ చిన్నవిగా ఉంటాయి కాబట్టి వాళ్లే బాధలకు గురికాకపోవచ్చు. 4-8 సంవత్సరాల మధ్య వయస్సు పిల్లల్లో ఈ బాధలు ఎక్కువ. కొందరిలో ఈ నొప్పితోపాటు చెవిపోటు, కడుపునొప్పి కూడా కన్పించవచ్చు. అంతేకాదు. ఈ బాధలు ప్రబలంగా ఉండి గొంతునొప్పి మరుగునపడే అవకాశము ఉంటుంది. అందుకని ఇటువంటి లక్షణాలున్న పిల్లల్లో గొంతును కూడా పరీక్షించటం అవసరం.




డా॥ కె. రాహుల్
సీనియర్ రెసిడెంట్
చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగం.


టాన్సిల్స్ పెరిగాయా అన్న దాన్ని ఇన్ఫెక్షన్‌ను సూచించే ప్రమాణంగా పెట్టుకోవటానికి లేదు. ఎందుకంటే చాలామంది పిల్లల్లో టాన్సిల్స్ పెద్దవిగానే ఉండొచ్చు.

ఈ సోర్ త్రోట్ విషయంలో నూటికి 80 కేసుల్లో వైరస్‌లు కారణమైతే మిగిలిన 20 కేసుల్లో బ్యాక్టీరియా క్రిములు కారణం అవుతుంటాయి. బ్యాక్టీరియా కారణంగా తలెత్తిన గొంతునొప్పిని 'స్ట్రెప్‌త్రోట్' అని వ్యవహరిస్తారు, దీనికి 'స్ట్రెప్టోకాకస్ హెమోలిటికస్' అనే బ్యాక్టీరియా కారణం. ఈ ఇన్ఫెక్షన్ కారణంగానే కీళ్లవాపుతో కూడిన జ్వరం (రూమాటిక్ ఫీవర్), కిడ్నీ వాపు (గ్లోమరూలో నెఫ్రైటిస్) వంటి తీవ్ర సమస్యలూ చోటు చేసుకోవచ్చు. **'స్కార్లెట్ ఫీవర్' కూ ఇదే మూలం. గొంతునొప్పికి కారణం వైరస్సా లేక బ్యాక్టీరియానా అన్నది నిర్ధారించడం కష్టతరమైన అంశం. దేనివల్ల వచ్చినా జ్వరం, నీరసం, ఆకలి మందగించటం, దగ్గు, మాట బొంగురుపోవటం, ముక్కు కారటం, మెడలో గ్రంథులు వాయటం వంటి లక్షణాలు కనిపిస్తాయి.** బ్యాక్టీరియా మూలంగానైతే త్వరగా గొంతు నొప్పి మొదలౌతుంది. ఈ బాధలకు గురైన వారికి పరీక్షలు జరిపి 'బీటా హెమోలిటికస్ స్ట్రెప్టోకాకస్' క్రిమిని గుర్తించటం జరిగింది. అయినా ఈ క్రిముల మూలంగానే గొంతునొప్పి వచ్చిందని చెప్పలేం. గొంతులో ఈ క్రిములున్నా నొప్పి లేని పిల్లలు ఎంతోమంది ఉన్నారు. రోగులలో క్రిములున్నా వారి రోగనిరోధక శక్తి (ఇమ్యూనిటి) ప్రధానమైన అంశమన్నది గమనార్హం. ఆరోగ్యంగా ఉన్న పిల్లల్లో కూడా నూటికి 10-20 మందిలో బీటా హెమోలిటికస్ క్రిములు కనిపిస్తాయి. గొంతునొప్పి కేసుల్లో ఎక్కువ శాతానికి యాంటీబయాటిక్



ఔషధాలు నిరర్థకం. వీరిలో చెవిలో చీము, మెడలో గ్రంథులు వాయటం, సైనసైటిస్, కీళ్ల వ్యాధులు, కిడ్నీల వాపు మొదలైన బాధలు చోటుచేసుకుంటాయి. వీటన్నింటి కారణంగా గొంతు వాపు (ఫారంజైటిస్) ఎంతో ప్రత్యేకత సంతరించుకుంటుంది. వింటర్ సీజన్‌లో చాల మంది గొంతునొప్పితో బాధపడుతుంటారు. వాతావరణం మారుతున్నపుడు గొంతులో ఇన్ఫెక్షన్ కారక సూక్ష్మక్రిములు ఏర్పడటం వలన గొంతునొప్పి (త్రోట్ పెయిన్) మొదలవుతుంది. అలాగే చల్లటి పానీయాలు, చల్లటి తేమ గాలి సరిపడకపోవడం వల్ల, ఉపన్యాసాలు ఎక్కువగా ఇవ్వటం, విరామం లేకుండా పాటలు పాడటం వలన కొందరిలో గొంతునొప్పి వేధిస్తుంది. టాన్సిలైటిన్, ఎడినాయడ్స్, లెరింజైటిస్, ఫెరింజైటీస్ వంటి వ్యాధుల వలన కూడా గొంతు నొప్పి రావచ్చు.

### లక్షణాలు

ఆహారం మింగటం, నీరు త్రాగటం, గాలి పీల్చటం, బాగా మాట్లాడటం కష్టంగా మారుతుంది. నోరు బొంగురుపోవటం, గొంతు తడారిపోవడం, నోరు దుర్వాసన వస్తుంది. గొంతునొప్పి, చెవినొప్పి, జలుబు తో జ్వరం రావడం, నీరసం, చికాకు వంటి లక్షణాలుంటాయి.


### జాగ్రత్తలు

చల్లటి గాలలో తిరుగకూడదు, కలుషిత నీటిని త్రాగకుండా, కాచి వడపోసిన నీటిని తీసుకోవడం వలన వ్యాధి తీవ్రత పెరగకుండా ఉంటుంది. చల్లటి పానీయాలను, ఐస్‌క్రీమ్‌లను, బేకరీ ఫుడ్స్ తీసుకోకూడదు, వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్నపుడు చన్నీళ్ల స్నానం చేయకూడదు. వ్యాధి తీవ్రత హెచ్చుగా ఉన్నపుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుని సంప్రదించి వారు సూచించిన సలహాలు పాటిస్తూ చికిత్స తీసుకోవాలి.

### ముసలి వాళ్లలో


ఆహారాన్ని సరిగ్గా మింగలేక పోవటం, సరిగ్గా మాట్లాడలేకపోవడం, గొంతు బొంగురపోవటం, గొంతునొప్పి లక్షణాలు. ఇవి కనిపించినపుడు వృద్ధుల్ని వెంటబెట్టుకుని సంబంధిత డాక్టరుచేత చికిత్స చేయించాలి. ఆరోగ్యకర అలవాట్లను పాటించాలి. ఐసుముక్కలు, అతి చల్లని పదార్థాలు తీసుకోరాదు. అతి కారం, అతి మసాలా వస్తువుల్ని, పులుసు వస్తువుల్ని తక్కువగా వాడాలి.

# పచ్చకామెర్లకు పటిష్ట వైద్యం




డా॥ ఎం.జి శ్రీనివాస్
గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్
మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజి విభాగం.


హెపటైటిస్ అనగా కాలేయానికి చెందిన వ్యాధి. ఇవి వైరస్, బ్యాక్టీరియా, ప్రోటోజోవా, కొన్ని మందులు మొదలైన వివిధ కారణాల




వలన కలుగుతుంది. వీనిలో వైరస్ వలన కలిగే హెపటై టిస్‌ను వైరల్ హెపటైటిస్ అంటారు. వైరస్ అనగా జీవజాలం పై దాడి చేసే అతి సూక్ష్మమైన కణాలని అర్థం. హెపటైటిస్ వైరస్‌లు ఒక వ్యాధికారక వైరస్‌ల సమూహం. ఇవి అన్నీ వైరల్ హెపటైటిస్ వ్యాధిని కలుగజేస్తాయి. ఈ కాలేయం సంబంధిత వ్యాధికి సంబంధించిన వైరస్ ఎ, బి, సి, డి, ఇ, ఎఫ్ ఇలా ఆరు రకాలుగా విభజించారు. వీటిలో హెపటైటిస్-ఎ, హెపటైటిస్-బి, హెపటైటిస్-సి లు మానవ శరీరంపై తీవ్ర ప్రభావం చూపడమే కాకుండా ప్రాణాంతకాలుగా పరిణమిస్తాయి.

**హెపటైటిస్-ఎ (HAV) :** ఇది సాధారణంగా కనిపించే పచ్చకామెర్ల వ్యాధి, 'ఫికో ఓరల్ రూట్' అంటే మనం తాగే నీరుగానీ, ఆహారం గానీ కలుషితమైనా అది నోటి ద్వారా తీసుకున్నపుడే కాదు మలరంధ్రాల ద్వారా కూడా శరీరంలోకి వైరస్‌లు చేరి హెపటైటిస్-ఎ సంక్రమించేందుకు ఆస్కారం ఉంది.

**హెపటైటిస్-బి (HBV) :** ఇది హెపటైటిస్-ఎ కన్నా అత్యంత ప్రమాదకర వ్యాధి, ముఖ్యంగా ఇది రక్తమార్పిడి వలన ఎక్కువగా వచ్చే వ్యాధి. కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడే వారి రక్తాన్ని వేరొకరికి ఎక్కించినపుడు ఈ వ్యాధి కారక వైరస్‌లు వ్యాప్తి చెందుతాయి. అలాగే ఈ వ్యాధితో బాధపడేవారికి సిరంజ్‌ని వేరొకరికి వాడినా..... ఆ క్రిములు సంక్రమిస్తాయి. ఈ వ్యాధి సోకిన గర్భిణీ ద్వారా తన బిడ్డకు కూడా ఈ వ్యాధి వస్తుంది. ఈ వ్యాధితో బాధ పడుతున్న వారితో లైంగిక సంపర్కాలు జరిపినా... ఈ వ్యాధి లక్షణాలు ప్రారంభమై.... హెపటైటిస్ గా, లివర్ క్యాన్సర్‌గా, సిర్రోసిస్ గా మారి ప్రాణాంతకమవుతుంది. ఎయిడ్స్ తదితరాలు ఎలాంటి చికిత్స లేని వ్యాధికావటం ఆందోళన కలిగించే విషయం. దీనికి నివారణా చర్యలు ముఖ్యమైనవి. కలుషిత సూదులు గుచ్చుకున్నా, వ్యాధికారకులతో లైంగిక సంపర్కం జరిపినా 14 రోజుల్లోగా వ్యాక్సిన్‌ని వేయించుకోవటం ద్వారా వ్యాధి కారకాలను నిలువరించవచ్చు. ఈ వ్యాక్సిన్‌తో పాటు వైద్యుల సూచనల మేరకు ఇమ్యూనోగ్లోబిలిన్‌ని కూడా ఇవ్వాల్సి ఉంటుంది. ఈ వ్యాధి కారకాల గర్భిణీకి జన్మించిన బిడ్డకు పుట్టగానే వ్యాక్సిన్ ఇప్పించడం ద్వారా చాలా మేరకు రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. రోగక్రిమి శరీరంలో ప్రవేశించినప్పటి నుండి రోగలక్షణాలు మొదలయ్యే వరకు (ఇంక్యుబేషన్ పిరియడ్) సాధారణంగా, రెండు నుండి నాలుగు వారాల వరకు ఉంటుంది. హెపటైటిస్-బి టీకాతో ఈ వ్యాధిని నిరోధించవచ్చు.

**హెపటైటిస్-సి (HCV) :** ఇది హెపటైటిస్-బి తో కూడిన అత్యంత ప్రమాదకరమైన వ్యాధి. హెపటైటిస్-బి కు కనీసం వ్యాక్సిన్ వేసి నిలువరించవచ్చు. కానీ దీనిని మాత్రం ఎలాంటి పద్ధతులలోనూ నిలువరించలేం అంటే ఇది ఎంత ప్రమాదకరమైనదో అర్థం చేసుకోవచ్చు. కలుషిత సూదుల ద్వారా, అవసరార్థం ఇతరుల నుండి రక్తం స్వీకరించే సమయంలో.. తగు పరీక్షలని జాగ్రత్తలని తీసుకోకుండా ఆదరాబాదరా పడితే... ఆ వ్యక్తికి హెపటైటిస్-సి ఉంటే ఈ వ్యాధి క్షణాలలో సంక్రమిస్తుంది. కాలక్రమంలో ఇది లివర్ సిర్రోసిస్‌గా, లివర్ క్యాన్సర్‌గా మారి... ప్రాణాంతకం కూడా కావచ్చు. మిగతా రకాలు హెపటైటిస్-డి, హెపటైటిస్-ఇ, హెపటైటిస్-ఎఫ్.


**వైరల్ హెపటైటిస్ లక్షణాలు :** ఈ వైరస్ సోకిన క్రమంలో ఈ వ్యాధి లక్షణాలు బయటపడేందుకు 15 నుంచి 50 రోజుల సమయం పట్టేందుకు అవకాశం ఉంది. చలి, జ్వరం, తలనొప్పి, తీవ్రమైన ఒళ్లునొప్పులు, వికారంగా ఉండటం, విరేచనాలు కావటం, ఆకలి లేక పోవటంతోపాటు మూత్రం పసుపు వర్ణంలో పోయటం, కళ్లు, నాలుక పచ్చగా మారిపోతుంది. చేతులు, కాళ్ల గోర్లు కూడా పచ్చగా మారుతుంటాయి. కాలేయ భాగం విపరీతమైన నొప్పిగా మారుతుంది. కాలేయం కొద్దికొద్దిగా పెరుగుతుంటుంది. దీనితోపాటు ప్లీహం కూడా పెరిగే ఆస్కారం కూడా ఉంది. ఒళ్లంతా దద్దుర్లు, దురదలు వస్తాయి. నడిచేందుకు కూడా వెసులుబాటు ఇవ్వని కీళ్లనొప్పులు, మలం ద్వారా తెల్లని పదార్థాం శరీరం నుండి బయటకు రావటం ఈ వ్యాధి ముఖ్య లక్షణాలు.

*మిగత 5వ పేజీలో...*

ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ డే

శస్త్ర విజయం

## ప్రమాదంతో వికారంగా మారిన
# ప్లాస్టిక్ సర్జరీతో సుందరంగా



డా॥ పి. శ్రీనివాసరావు
అసోసియేట్ ప్రొఫెసర్
ప్లాస్టిక్ సర్జరీ విభాగం
నారాయణ హాస్పిటల్

యాక్సిడెంట్ వలన తలకు మరియు ముఖానికి తగిలే గాయాల వలన పేషంట్ యొక్క ముఖము అందవిహీనంగా తయారు కాకుండా ప్లాస్టిక్ సర్జరీ ద్వారా మామూలు రూపాన్ని పొందవచ్చు.

'ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ డే' సందర్భంగా నారాయణ హాస్పిటల్‌లోని ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి డా॥ పావులూరి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ యాక్సిడెంట్ వలన కలుగు గాయాలు , వాటి వలన పేషంట్‌లకు కలుగు అంగవైకల్యాలు మరియు శరీరానికి జరిగే నష్టాన్ని నివారించుటకు నారాయణ హాస్పిటల్‌లోని ప్లాస్టిక్ సర్జరీ విభాగం నందు అత్యంత అధునాతన చికిత్సా పద్ధతులు అందుబాటులో ఉన్నాయని, ఈ అధునాతన చికిత్సా పద్ధతుల ద్వారా పేషంట్‌కు తిరిగి యథారూపమును కలుగజేసే అవకాశం ఉందని వివరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాక్సిడెంట్ వలన పేషంట్ యొక్క ముఖానికి ముఖ్యంగా కను రెప్పలు, ముక్కు, పెదాలు, చెవులు మరియు ఇతర ముఖ్య అవయవాలకు దెబ్బలు తగిలి చీలుట లేదా పూర్తిగా ఊడిపోవడం లాంటి సమస్యలకు ప్లాస్టిక్ సర్జరీ ద్వారా SSG,FTSG, (Local Flap) ఆపరేషన్ చేసి తిరిగి మామూలు స్థితికి తీసుకురాగలమని చెప్పారు. ముఖ్యంగా ప్లాస్టిక్ సర్జరీ విధానంలో Fine Sutures వాడుట మూలంగా కుట్లు వేసే అధునాతన విధానం వలన, అలాగే ఏదైనా అవయవము ఊడినచో దానిని పూర్తిగా Reconstruction చేయగలిగే అధునాతన పద్ధతుల వలన పేషంట్‌కు మచ్చలు లేకుండా పూర్తిగా యథారూపము ఇచ్చే అవకాశము ఉందని తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన గతంలో జరిగిన కొన్ని శస్త్రచికిత్సల వివరాలను వెల్లడించారు.










ఇంతకు మునుపు ఏదైనా ప్రమాదం జరిగి ప్లాస్టిక్ సర్జరీ అవసరమైతే చెన్నై లేదా బెంగుళూరు వంటి మహానగరాలకు వెళ్లి లక్షల్లో ఖర్చు పెట్టి చికిత్స తీసుకోవాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, నారాయణ హాస్పిటల్ వారు ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో అత్యంత అధునాతన పరికరాలతోపాటు అధునాతన పద్ధతులను ప్రజలకు అందుబాటులో ఉంచడం వలన, ఆరోగ్యశ్రీ, ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్, ఇన్సూరెన్స్ వంటి సదుపాయాలను కల్పించడం వలన ఎటువంటి ఖర్చు లేకుండా మెరుగైన వైద్య సేవలు పొందే అవకాశం ఉందని ఈ సదుపాయాన్ని ఈ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 'ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ డే' సందర్భంగా ఆయన తెలియజేశారు.

# వైద్య ఆచార్య



| | | |
|---|---|---|
| పేరు | : | డా॥ కె. శ్రీనివాస్ రావు |
| స్వస్థలం | : | నెల్లూరు |
| ఎంబీబీఎస్ | : | జె.జె.ఎం. మెడికల్ కాలేజి, మైసూర్ యూనివర్శిటీ, దావణగిరి, కర్ణాటక (1992) |
| డి.ఎన్.బి | : | ఎన్.బి.ఇ, ఢిల్లీ (2000) |
| ఫెలోషిప్ | : | FAIS |
| అనుభవం | : | అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, అసోసియేట్ ప్రొఫెసర్‌గా మొత్తం 9 సంవత్సరములు |
| ప్రస్తుతం | : | నారాయణ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ లోని జనరల్ సర్జరీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్. |
| ఆసక్తి | : | ఆంకో సర్జరీ |
| ఎగ్జామినర్ | : | తమిళనాడు, కర్ణాటక యూనివర్శిటి |
| ప్రచురణ | : | 2 జాతీయస్థాయి జర్నల్స్‌లో |
| ప్రసంగం | : | పలు జాతీయ, రాష్ట్రీయ సదస్సులలో |
| సభ్యత్వం | : | IMA, ASI జీవితకాల సభ్యులు |
| నినాదం | : | "Hard work never goes unrewarded" |


## థైరాయిడ్ క్యాన్సర్ కు శస్త్రచికిత్స
# ఇప్పుడు బాగా మాట్లాడుతున్నా....



డా॥ రమేష్ బాబు
అసిస్టెంట్ ప్రొఫెసర్
చెవి, ముక్కు, గొంతు విభాగం
నారాయణ హాస్పిటల్

నెల్లూరు జిల్లా, కావలి ప్రాంతానికి చెందిన వెంకటరత్నమ్మ (32) అనే మహిళ తనకు గొంతు వాపు ఉండటంతో నారాయణ హాస్పిటల్‌లోని చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగంలోని డా॥ రమేష్ బాబు గారిని సంప్రదించింది. తనకు గొంతు వాపు గత ఆరు నెలలుగా ఉందని, ఇప్పుడు ఆ వాపు వలన గొంతు నొప్పి తోపాటు మింగడం కూడా కష్టంగా మారిందని ఆమె డాక్టరు గారికి తెలిపారు.

డా॥ రమేష్ బాబు గారు ఆమెను పరీక్షించి, అవసరమైన రక్త పరీక్షలు (థైరాయిడ్ ప్రొఫైల్), గొంతుకు అల్ట్రాసౌండ్ స్కాన్ పరీక్ష మరియు FNAC of Thyroid Lobe నిర్వహించి, వెంకటరత్నమ్మకు థైరాయిడ్ క్యాన్సర్ (Papillary Variant) వచ్చిందని నిర్ధారించారు. చికిత్స నిమిత్తం ఆపరేషన్ ద్వారా థైరాయిడ్ గ్రంధిని శస్త్రచికిత్స ద్వారా పూర్తిగా తొలగించాలని వారి



కుటుంబ సభ్యులకు తెలిపారు. అందుకు వారు అంగీకరించడంతో Total Thyroidectomy అను శస్త్రచికిత్సా విధానం ద్వారా థైరాయిడ్ గ్రంధిని పూర్తిగా తొలగించడమే కాకుండా, అవసరమైన Para Thyroid Glands, Recurrent Laryngeal Nerves కు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మరియు స్వరాన్ని, శ్వాసకు సంబంధించిన ప్రమాదం లేకుండా విజయవంతంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా డా॥ రమేష్ బాబు గారు మాట్లాడుతూ గొంతు ముందు భాగంలో కుడి వైపు, ఎడమ వైపు థైరాయిడ్ గ్రంధి ఉంటుందని, ఈ గ్రంధి వాపుని మూడు విధాలుగా పరీక్షించాలని తెలిపారు. మొదటిది థైరాయిడ్ గ్రంధి పనిచేయు విధానం ఎక్కువ/తక్కువ కొరకు థైరాయిడ్ ప్రొఫైల్ పరీక్ష, రెండవది థైరాయిడ్ గ్రంధి వాపు పరిమాణం కొరకు USG Neck - > 4cm, మూడవది థైరాయిడ్ గ్రంధి కణజాలంలో మార్పు క్యాన్సర్ గా మారుతుందా, లేదా తెలుసుకోవడానికి FNAC ద్వారా నిర్ధారించాలని తెలిపారు. కణజాలంలో మార్పు క్యాన్సర్ గా మారుతున్నా, గ్రంధి వాపు పెరిగిపోతున్నా, గ్రంధిని శస్త్రచికిత్స ద్వారా పూర్తిగా లేక ఒక వైపు భాగం తొలగించవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఇటీవల కాలంలో థైరాయిడ్ గ్రంధి వాపు క్యాన్సర్ గా మారుతున్న సందర్భాలు ఎక్కువ అవుతున్నాయని, నిర్లక్ష్యం చేస్తే మిగిలిన అవయవాలకు వ్యాపించే అవకాశం ఉంటుందని కావున 30 సంవత్సరాల వయస్సు దాటిన మహిళలు, పురుషులు థైరాయిడ్ గ్రంధి వాపును అశ్రద్ధ చేయకుండా పరీక్షలు చేయించుకుని జాగ్రత్త పడాలని సూచించారు.

శస్త్రచికిత్స అనంతరం కోలుకున్న వెంకటరత్నమ్మ మాట్లాడుతూ తనకు వచ్చిన థైరాయిడ్ క్యాన్సర్ సమస్యను నయంచేసి క్యాన్సర్ బారి నుండి విముక్తి కల్పించినందుకు డా॥ రమేష్ బాబు గారికి, అతి తక్కువ ఖర్చుతో ఆపరేషన్ చేయించుకునే అవకాశం కల్పించిన నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి తను జీవితాంతం ఋణపడి ఉంటానని తెలిపింది.

ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ సీఈవో డా॥ ఎస్. సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ క్లిష్టమైన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్న డా॥ రమేష్ బాబు గారిని, వారి బృందాన్ని మరియు మత్తు వైద్య నిపుణుల బృందాన్ని అభినందించారు. ఖర్చుతో కూడుకున్న శస్త్రచికిత్సలను కూడా సామాన్యులకు ఆర్థిక భారం కాకుండా తక్కువ ఖర్చుతో నిర్వహించేందుకు సహకరిస్తున్న యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నారాయణ హాస్పిటల్‌లో అత్యంత అధునాతన పరికరాలు, నిపుణులైన వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నారని ఈ సదుపాయాన్ని పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రశ్న - సమాధానం


# నీటి బుడగలుగా ఏర్పడే ఒవేరియన్ సిస్టులు

ప్ర : **ఒవేరియన్ సిస్టులు అంటే ఏమిటి ?**

జ : స్త్రీలలో పునరుత్పత్తికి ఉపయోగపడే అతి ముఖ్యమైన అంగం అండాశయం (ఓవరీ). స్త్రీ పొత్తి కడుపులో ఉండే గర్భాశయానికి రెండువైపులా ఒవేరియన్ లిగమెంట్ల ద్వారా రెండు అండాశయాలు అతుక్కుని ఉంటాయి.



**డా॥ కె. హైమావతి**
గర్భకోశ వ్యాధుల విభాగాధిపతి
నారాయణ హాస్పిటల్




ఇవి ఒక్కొక్కటి 3 సెం.మీ పొడవు, 1.5 సెం.మీ వెడల్పు, 1.5 సెం.మీ మందం ఉంటాయి. చిన్న పిల్లలకు, బహిష్టు ఆగిపోయిన స్త్రీలకు అండాశయాలు చిన్నవిగా ఉంటాయి. అండాశయాల నుంచి గర్భధారణకు కావలసిన అండం విడుదల అవుతుంది. వీటి నుంచి ఈస్ట్రోజన్, ప్రొజెస్టరాన్ అనే హార్మోన్లు ఉత్పత్తి అవుతాయి. స్త్రీ లక్షణాలు అభివృద్ధి చెందడానికి, రుతుచక్రం క్రమబద్ధం కావడానికి ఈ హార్మోన్‌లు ఉపయోగపడతాయి. క్రమంగా జరిగే ఈ ప్రక్రియలో కొన్నిసార్లు ఏవైనా తేడాలు, హార్మోన్ల అసమతుల్యత వల్ల అండాశయాల్లో నీరు లాంటి ద్రవం, రక్తం లేదా ఇతర ద్రవాలతో చేరిన సంచులు, గడ్డలు ఏర్పడతాయి. వీటినే ఒవేరియన్ సిస్టులు అంటారు. సిస్టుల్లో ఉన్న పదార్థాన్ని బట్టి, తయారయిన కారణాన్ని బట్టి, వీటిని అనేక రకాలుగా విభజించారు. అవి..


1. ఫంక్షనల్ సిస్ట్. మళ్లీ దీనిలో ఫాలికులార్ సిస్ట్, హెమోరేజిక్ సిస్ట్, కార్పస్ లూటియల్ సిస్ట్ అని మూడు రకాలుంటాయి.

2. దర్మాయిడ్ సిస్ట్, 3. ఎండోమెట్రియోటిక్ సిస్ట్ లేదా చాకొలెట్ సిస్ట్, 4. పాలిసిస్టిక్ ఒవరీస్. సుమారు 90% ఒవేరియన్ సిస్టులు క్యాన్సర్‌గా మారవు. వీటి పరిమాణము, కలిగించే నొప్పిని బట్టి మందులతో చికిత్స ఉంటుంది. పరిమాణము పెద్దవిగా ఉన్న వాటిని ఆపరేషన్ ద్వారా తొలగించడము జరుగుతుంది.

# రక్తం గురించి క్లుప్తంగా

ప్ర : **రక్తంలో ఏమి ఉంటాయి?**

జ : 55 శాతం ప్లాస్మా, 45 శాతం సెల్స్ ఉంటాయి, ప్లాస్మాలో 91% నీరే, 8% ఆర్గానిక్ మాలిక్యూల్స్, 1% ఇనర్గానిక్ మాలిక్యూల్స్ ఉంటాయి. సెల్స్‌లో ఎర్రరక్తకణాలు, తెల్ల రక్తకణాలు, ప్లేట్‌లెట్స్ ఉంటాయి.





**డా॥ యం. అనిత**
అసిస్టెంట్ ప్రొఫెసర్
ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసెన్ విభాగం

ఒక లీటరు రక్తంలో ఎర్ర రక్త కణాలు 5-6 మిలియన్లు ఆక్సిజన్ సరఫరాలకు తోడ్పడతాయి. తెల్ల రక్త కణాలు 4-11 మిలియన్లు శరీరంలో ఇన్ఫెక్షన్ పై దాడి చేసి రక్షణ కల్పిస్తాయి. ప్లేట్‌లెట్స్ కణాలు 1.5-4 మిలియన్లు ఉంటాయి, రక్తం గడ్డ కట్టడానికి సహకరిస్తాయి. ఎర్ర రక్త కణాలు తగ్గితే అనీమియా అంటారు. ఎర్ర రక్త కణాలు శరీరములో ఆక్సిజన్ సరఫరాకు ఉపయోగపడతాయి. ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి-12, విటమిన్-సి, తగినంత ప్రోటీన్లు లేకపోవడం వలన రక్తహీనత ఏర్పడుతుంది.

ప్ర : **తల్లిదండ్రుల నుంచి బిడ్డలకు సంక్రమించే రక్త గ్రూపులు ఎలా ఉంటాయి ?**

జ : తల్లిదండ్రులిద్దరూ 'ఒ' గ్రూపు వారైతే బిడ్డ 'ఒ' గ్రూపుకే చెందుతుంది. 'ఎ', 'బి' గ్రూపు కానే కాదు. తల్లిదండ్రులిలలో ఒకరు 'ఒ' మరొకరు 'ఎ' గ్రూపు అయినా లేదా ఇరువురూ 'ఎ' గ్రూపుకి చెందిన వారైతే బిడ్డ 'ఎ' లేదా 'ఒ' గ్రూపుకి చెందుతుంది. 'బి' కి గానీ, 'ఎబి'కి గానీ చెందదు. తల్లిదండ్రులలో ఒకరు 'బి' మరొకరు 'ఒ' అయినా, ఇరవురూ 'బి' అయినా బిడ్డ 'ఒ' లేక 'బి' గ్రూపు అవుతుంది. 'ఎ' లేక 'ఎబి' గ్రూపు అవదు. తల్లిదండ్రులలో ఒకరు 'బి' మరొకరు 'ఎ' అయితే బిడ్డ నాలుగు గ్రూపులలో 'ఎ' గానీ, 'బి' గానీ 'ఎబి' గానీ 'ఒ' గానీ కావచ్చు. తల్లిదండ్రులలో ఒకరు 'ఎబి' మరొకరు 'ఒ' అయితే బిడ్డ 'ఎ' గానీ 'బి' గానీ 'ఎబి' గానీ అయితే బిడ్డ 'ఒ' వర్గం తప్ప మిగతా ఏ వర్గమైనా కావొచ్చు. ఇవే కాకుండా ఆర్.హెచ్ మొదలైన వాటిగా బ్లడ్ గ్రూప్‌లు తిరిగి వర్గీకరించబడ్డాయి. ఏదైనా బిడ్డకి సంక్రమించే బ్లడ్ గ్రూప్‌లు, తల్లిదండ్రుల ద్వారా సంక్రమించే క్రోమోజోమ్‌లు అందులో బ్లడ్ గ్రూపులకి సంబంధించిన రసాయనాల మీద ఆధారపడి ఉంటుంది. బ్లడ్ గ్రూప్‌లు వంశపారంపర్యం. తండ్రి/తల్లి బ్లడ్ గ్రూపు ఏది అయితే పిల్లలకు అదే వస్తుంది.

2వ పేజీ తరువాయి

# పచ్చకామెర్లకు పటిష్ట వైద్యం

వ్యాధి నిర్ధారణ: పరీక్షలివి: ఎలీషా టెస్ట్ ద్వారా వైరల్ హెపటైటిస్ పాజిటివ్ లేదా నెగిటివ్ అనేది తెలుసుకోవచ్చు. అల్ట్రాసౌండ్‌స్కాన్ ద్వారా కాలేయ పరిస్థితిని నిర్ధారించుకోవచ్చు. మూత్ర పరీక్షలు చేస్తే అందులో బైల్ పిగ్మెంట్స్ కనిపిస్తాయి. అలాగే రక్త పరీక్షలలో సీరం ఎంజైమ్స్, సీరం బెలురూబిన్ ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తుంది. ఇక లివర్ ఫంక్షన్ టెస్టుల్లోనూ మన కాలేయంలో జరిగిన పరిణామాలను నిర్ధారించుకోవటమే కాకుండా లివర్ మార్కర్స్ ద్వారా వైరస్ కారకాలను ఇట్టే గుర్తించి నిపుణులైన వైద్యుల సలహా సూచనల మేరకు తగిన వైద్యాన్ని చేయించుకుంటే హెపటైటిస్-ఎ ని నాలుగు వారాలలోనే తగ్గించుకోవచ్చు. అయితే హెపటైటిస్-బి, సి లను అంత తేలికగా నయం చేయలేము.

జాగ్రత్తలిలా.. : హెపటైటిస్ వచ్చిన వారిలో ఎక్కువ మంది వాంతులు, వికారంతో బాధపడుతుంటారు. వీరికి గ్లూకోజ్ ఎక్కువగా ఇవ్వాల్సిన అవసరం ఉంటుంది. అందుకు గాను గ్లూకోజ్ తోపాటు పళ్లరసాలు, కొబ్బరి నీళ్లు అడపా దడపా తాగించాలి. అవసరమైతే నరాల ద్వారా కూడా సిలైన్ రూపంలో ఎక్కించాల్సి ఉంటుంది. అలాగే విటమిన్-సి ఎక్కువగా ఉండే పళ్లను గానీ, టాబ్లెట్‌ని ఇవ్వాలి, అలాగే అవసరం మేరకు విటమిన్-సి ఇంజక్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. ఇక హెపటైటిస్ సోకిన వ్యాధిగ్రస్తులలో విటమిన్-బి తక్కువగా ఉండటం వలన తీవ్ర నీరసానికి గురవుతారు. దీని నుండి కాపాడకునేందుకు విటమిన్-బి టాబ్లెట్లని ఎక్కువ మోతాదులో ఇవ్వాలి.

శరీరం పై దద్దుర్లు, దురదలు వస్తే 'కొలిస్టరిమిన్'ని ఇవ్వాల్సి ఉంటుంది. వీలైనంత వరకు విటమిన్-కె ని కూడా ఇవ్వటమే కాకుండా మల్టీ విటమిన్ టాబ్లెట్లను మింగించాలి. ఇవన్నీ కూడా వైద్యుల సూచనలు సలహాల మేరకు ఇవ్వాలి, ఇన్ఫెక్షన్లు సోకితే అందుకు కూడా కొన్ని రకాల మందులను వైద్యుల సలహాతో వాడాలి, లేదంటే కాలేయం మరింత దెబ్బతినే అవకాశం ఉంటుంది.

ఆహారం...: ఈ వ్యాధిగ్రస్తులు మద్యపానానికి దూరంగా ఉండాలి, ఆకలిగా ఉన్నపుడు తగినంత ఆహారం ఇవ్వాలి, పళ్లరసాలు, మజ్జిగ తదితరాలు ఎక్కువగా ఇవ్వటమే కాకుండా కూరగాయలు, పుప్పదినుసులు బాగా ఉడకబెట్టి ఇవ్వటంతోపాటు పౌష్టికాహారం ఇవ్వటం ద్వారా వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకుంటారు.

అపోహ నిజం

# మనోవేదన-మానసిక చింతన

కుంగుబాటు (డిప్రెషన్) మీద చాలా అపోహలున్నాయి. ఇది స్త్రీలకే వస్తుందని కొందరు భావిస్తుంటారు. ఒకసారి కుంగుబాటు మొదలైతే అది జీవితాంతం వెంటాడుతుందని మరికొందరు అనుకుంటూ ఉంటారు. అసలు వీటిల్లోని నిజమెంత?



**డా॥ షేక్. సుబహాని**
అసిస్టెంట్ ప్రొఫెసర్
మానసిక వ్యాధుల చికిత్సా విభాగం

అపోహ : కుంగుబాటు అనేది బలహీనతకు సూచిక

నిజం : కానే కాదు, ఇది ఒక మానసిక రుగ్మత. ఆత్మీకులు, సన్నిహితులు మరణించటం వంటి సంఘటనలు ఎదురుకావటంతోపాటు.... జన్యుపరమైన అంశాలు కూడా దీనికి కారణమవుతాయి.

అపోహ : కుంగుబాటు స్థితి నుంచి చాలా మంది తమకు తాముగానే బయటపడతారు. చికిత్స తీసుకోవాల్సిన అవసరం లేదు.

నిజం : ఇది చాలా తీవ్రమైన ఆరోగ్య సమస్య. మందులు, కౌన్సిలింగ్ వంటి పద్ధతులతో చికిత్స తీసుకోవటం తప్పనిసరి, నిపుణుల సూచనల మేరకు పూర్తికాలం చికిత్స తీసుకోకపోతే కుంగుబాటు లక్షణాలు తిరగబెట్టే ప్రమాదమూ ఉంది.

అపోహ : డిప్రెషన్ ను తగ్గించే మందులు ప్రభావం చూపకపోతే ఇక అవి ఎప్పటికీ పనిచేయవు.

నిజం : సాధారణంగా వీటిని వాడటం మొదలెట్టిన 2-4 వారాల తర్వాత ప్రభావం కనిపిస్తుంటుంది. దీనిని గుర్తించటానికి కొంత సమయం పడుతుంది.

అపోహ : ఇది కేవలం మహిళలకే వస్తుంది.

నిజం : కుంగుబాటు పురుషులకు వస్తుంది. కాకపోతే మగవారిలో కన్నా స్త్రీలల్లోనే అధికం.

అపోహ : డిప్రెషన్ కూడా అప్పుడప్పుడు మూడ్ మారడం లాంటిదే.

నిజం : మూడ్ మారటమనేది ఒకట్రెండు రోజుల మాత్రమే ఉంటుంది. అయితే డిప్రెషన్ దీర్ఘకాలం వేధించే సమస్య. ఇది చదువులు, ఉద్యోగాల్లో ముందుకు వెళ్లకుండా చాలా చిక్కులను తెచ్చిపెడుతుంది.

**ఆగష్టు నెలలో నిర్వహించు**

## ఉచిత వైద్య శిబిరాల వివరాలు

## మల్టీ స్పెషాలిటీ క్యాంపులు



| తేది | ప్రదేశం/సంప్రదించవలసిన ఫోన్ నెం. | | విభాగం |
|---|---|---|---|
| 02/08/19 | ఆముదాలపాడు, ప్రకాశం జిల్లా. | ఫోన్:7331170053 | జనరల్ మెడిసిన్,జనరల్‌సర్జరీ,ఈ.ఎన్.టి |
| 05/08/19 | కె.వి.బి పురం, చిత్తూరు జిల్లా. | ఫోన్:7331170048 | పల్మనాలజి,ఆప్తమాలజి,ఆర్థోపెడిక్స్ |
| 09/08/19 | మొగళ్లూరు, వెలుగొండ్ల. | ఫోన్:7331170053 | జనరల్ మెడిసిన్,జనరల్‌సర్జరీ,ఆర్థోపెడిక్స్ |
| 09/08/19 | నారాయణ మాతృసేవా వైద్యశిబిరం-1. | ఫోన్:7331170049 | కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల విభాగం |
| 09/08/19 | నారాయణ మాతృసేవా వైద్యశిబిరం-2. | ఫోన్:7331170049 | కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల విభాగం |
| 12/08/19 | ఎగువపూడి, చిత్తూరుజిల్లా. | ఫోన్:7331170048 | జనరల్ మెడిసిన్, ఆప్తమాలజి,ఆర్థోపెడిక్స్ |
| 16/08/19 | పి.సి పల్లి, ప్రకాశంజిల్లా. | ఫోన్:7331170053 | జనరల్‌సర్జరీ,ఆర్థోపెడిక్స్,పల్మనాలజి |
| 19/08/19 | కందలమేడు, చిత్తూరుజిల్లా. | ఫోన్:7331170048 | జనరల్ మెడిసిన్, ఆప్తమాలజి, ఈ.ఎన్.టి |
| 26/08/19 | మదనంబేడు, చిత్తూరుజిల్లా. | ఫోన్:7331170048 | పల్మనాలజి,ఆర్థోపెడిక్స్, ఆప్తమాలజి |
| 30/08/19 | డి.జి.పేట,సి.ఎస్.పురం,ప్రకాశంజిల్లా. | ఫోన్:7331170053 | జనరల్ మెడిసిన్,జనరల్‌సర్జరీ,ఈ.ఎన్.టి |

## సూపర్ స్పెషాలిటీ క్యాంపులు

| తేది | ప్రదేశం/సంప్రదించవలసిన ఫోన్ నెం. | విభాగం | డాక్టరు |
|---|---|---|---|
| 03/08/19 | ఒంగోలు, ప్రకాశం జిల్లా<br>ఫోన్:7331170058 | మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజి<br>సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి | డా॥ ఎం.జి శ్రీనివాస్ M.D. D.M (Medical Gastro)<br>డా॥ ఎస్.తిరునావుక్కరసు M.S. M.Ch (Surgical Gastro) |
| 14/08/19 | రాజంపేట, వైఎస్సార్ కడపజిల్లా<br>ఫోన్:7331168824 | న్యూరాలజి<br>న్యూరోసర్జరీ | డా॥ జి. సంఘమిత్ర M.D. D.M (Neurology)<br>డా॥ జి. విద్యాసాగర్M.S. M.Ch (Neuro Surgery) |
| 27/08/19 | కావలి, నెల్లూరుజిల్లా<br>ఫోన్:7331170054 | కార్డియాలజి,<br>కార్డియోథొరాసిక్ సర్జరీ | డా॥ ఎం.లక్ష్మీశ్రీనివాస్ కుమార్ M.D. D.M (Cardiology)<br>డా॥ చుండూరు కోదండపాణిరామానుజదాసుడు M.S. M.Ch.(CTVS) |

## అవుట్ రిచ్ క్లినిక్స్

| తేది | ప్రదేశం/సంప్రదించవలసిన ఫోన్ నెం. | విభాగం | డాక్టరు |
|---|---|---|---|
| 04/08/19 | ఆత్మకూరు,నెల్లూరుజిల్లా<br>ఫోన్:7331170047 | నెఫ్రాలజి | డా॥ కె.ప్రవీణ్‌కుమార్ M.D. D.M (Nephrology) |
| 11/08/19 | ప్రొద్దుటూరు, వైఎస్సార్ కడపజిల్లా<br>ఫోన్:7331170047 | న్యూరాలజి విభాగం | డా॥ ఎన్.ఎస్.సంపత్‌కుమార్ M.D. D.M (Neurology) |
| 18/08/19 | నంధ్యాల, కర్నూలుజిల్లా<br>ఫోన్:7331170046 | కార్డియాలజి విభాగం | డా॥ ఎస్.కె. రెడ్డిబాషా M.D. D.M (Cardiology) |
| 25/08/19 | నాయుడుపేట,నెల్లూరుజిల్లా<br>ఫోన్:7331168823 | కార్డియాలజి విభాగం | డా॥ ఎం.లక్ష్మీశ్రీనివాస్ కుమార్ M.D. D.M (Cardiology) |

## పాఠకులకు... వైద్యనిపుణులకు విజ్ఞప్తి...!

నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రచురింపబడుచున్న వైద్య నారాయణం ఆరోగ్య సమాచార స్రవంతి మాసపత్రికను ఆదరిస్తున్న పాఠక మహాశయులకు ధన్యవాదములు మా... మీ సమాచార స్రవంతి వృద్ధికి మీరందించే / తెలియజేసే సూచనలను సవినయంగా స్వీకరిస్తామని తెలుపుతూ... మీ సూచనలు సంక్షిప్తంగా దిగువ తెలిపిన ఫోన్ నెంబర్లకు స్వయంగా

- ఫోన్
- మెసేజ్
- వాట్స్‌యాప్
- ఈ-మెయిల్ ల

ద్వారా తెలియజేయగలరు

**సి.హెచ్. భాస్కర్ రెడ్డి**
అసోసియేట్ ఎడిటర్,
**వైద్య నారాయణం**
**9490166200**
cbhaskarreddy@narayanamedicalcollege.com

**NAAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్**

ప్రఖ్యాతి గాంచిన ఇన్సూరెన్స్ కంపెనీలచే క్యాష్‌లెస్ సదుపాయం

## నారాయణ స్పెషాలిటి హాస్పిటల్

చింతారెడ్డిపాళెం, నెల్లూరు.
Ph : 0861- 2317963, 64, 2324111



ఆదునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు మరియు ఇతర పారామెడికల్ సిబ్బంది సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి... నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

పడకలు : 1,440
ప్రత్యేక విభాగాలు : 25
ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200
అపరేషన్ థియేటర్లు : 23
బ్లడ్ బ్యాంకు (NABB గుర్తింపు పొందిన), 24 గంటల ఎమర్జెన్సీ, ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు

### హాస్పిటల్‌లోని విభాగాలు

**సూపర్ స్పెషాలిటీలు**

- గుండె సంబంధిత వ్యాధుల విభాగం
- గుండె శస్త్రచికిత్సల విభాగం
- మెదడు నరాల చికిత్సల విభాగం
- మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సల విభాగం
- కిడ్నీ వ్యాధుల విభాగం
- మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్సల విభాగం
- ఎండో క్రైనాలజి విభాగం
- ఉదరకోశ వ్యాధుల విభాగం
- ఉదరకోశ శస్త్రచికిత్సల విభాగం
- ప్లాస్టిక్ సర్జరి విభాగం
- నియోనెటాలజి విభాగం

**స్పెషాలిటీలు**

- జనరల్ మెడిసిన్ విభాగం
- జనరల్ సర్జరీ విభాగం
- కీళ్ళు, ఎముకల విభాగం
- యాక్సిడెంట్ & ఎమర్జెన్సీ కేసుల విభాగం
- కాన్పులు మరియు గర్భకోశవ్యాధుల విభాగం
- చిన్నపిల్లల వ్యాధుల విభాగం
- కంటి వ్యాధుల విభాగం
- శ్వాసకోశవ్యాధుల విభాగం
- చెవి, ముక్కు, గొంతు వ్యాధుల విభాగం
- చర్మవ్యాధుల విభాగం
- మానసిక వ్యాధుల విభాగం
- దంత వ్యాధుల విభాగం
- రేడియాలజి విభాగం
- అనస్థీషియా విభాగం

**సంప్రదించవలసిన అధికారులు**

డా॥ ఎస్. విజయ్ కుమార్ (కో-ఆర్డినేటర్)
డా॥ ఎస్. సతీష్ కుమార్ (సి.ఇ.ఒ / ఇంఛార్జ్ మెడికల్ సూపరింటెండెంట్)
డా॥ వై.వి. ప్రభాకర్ (మెడికల్ అడ్మినిస్ట్రేటర్)
డా॥ బిజు రవీంద్రన్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్)
డా॥ డి. రామ మోహన్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్)
సి.హెచ్. భాస్కర్ రెడ్డి (ఎ.జి.ఎం)